క్లుప్తంగా

క్రీడలతోనే మానసికోల్లాసం


బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ

వెదురుకుప్పం: క్రీడలతోనే మానసికోల్లాసం సిద్ధిస్తుందని ఎస్ఐ వెంకటసుబ్బయ్య అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని వెదురుకుప్పంలో ఆర్గనైజర్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన జట్లకు మొదటి, రెండవ బహుమతులు ప్రదానం చేశారు. చైతన్య కన్‌స్ట్రక్షన్ ఎండీ చైతన్యరెడ్డి చేతుల మీదుగా విన్నర్స్‌గా నిలిచిన గంధపువారిపల్లె జట్టుకు రూ.19,999, ఆదిత్య మీడియా ప్రతినిధి కిరణ్‌యాదవ్ ద్వారా రన్నర్స్‌గా నిలిచిన చవటగుంట జట్టుకు రూ.9,999లు నగదు బహుమతిని అందజేశారు. యువత విక్కీ, అనిల్ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ


వడమాలపేట : నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, దాత

వడమాలపేట (విజయపురం): వడమాలపేట మండలం, తడుకు (ఆర్ఎస్) ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏఎం పురం గ్రామానికి చెందిన కే సుబ్బమ్మ కుటుంబ సభ్యులు నోటు పుస్తకం, పెన్నులు అందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 160 మంది విద్యార్థులకు రూ.20 వేలు విలువ గల నోటు పుస్తకాలను హెచ్‌ఎం రవిశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టారు. ముందుగా పాఠశాల ఆవరణంలో స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలకు పూలమాల వేసి, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత చౌటూరు


బహుమతి అందజేస్తున్న వెంకటేశులు

పుత్తూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత పది రోజుల పాటు పిళ్లారిపట్టులో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో చౌటూరు గ్రామానికి చెందిన చౌటూరు రాక్‌స్టార్ జట్టు విజేతగా నిలిచింది. 16 జట్లు పాల్గొన్న టోర్నమెంట్‌లో ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్స్‌లో కల్యాణపురం జట్టుపై చౌటూరు జట్టు గెలిచింది. విజేత జట్టుకు చౌటూరు గ్రామస్తుడు వెంకటేశులు చేతుల మీదుగా రూ.15 వేలు నగదుతో కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు రూ.10 వేలు, కప్‌ను అందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పి.రాజ, సి.మురళి, కె.పవన్, ఎం.మణి, కె.శ్రావణ్‌కుమార్, ఎం.కుపేంద్రన్, కె.చిదంబరం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


నరసింహారెడ్డికి నివాళి అర్పిస్తున్న కృపాలక్ష్మి

వెదురుకుప్పం: మండలంలోని ఆళ్లమడుగు, కొండకిందపల్లె, పెరుమాళ్లపల్లెలో వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను వైఎస్సార్‌సీపీ గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కె.కృపాలక్ష్మి పరామర్శించారు. ఆళ్లమడుగులో పద్మ అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న కృపాలక్ష్మి ఆదివారం గ్రామంలో పర్యటించి పద్మ మృతదేహానికి నివాళులర్పించారు. అదేవిధంగా కొండకిందపల్లెలో మృతిచెందిన కేశవరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. పెరుమాళ్లపల్లెలో అనారోగ్యంతో మృతిచెందిన నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ నేతలు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


విజేత జట్లతో సర్పంచ్ వెంకటేష్

పెనుమూరు(కార్వేటినగరం): మండల పరిధిలోని రామకృష్ణాపురం పంచాయతీలో సంక్రాంతి సందర్భంగా దూది కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా క్రికెట్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దూది వెంకటేష్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్‌ల్లో క్రికెట్‌లో బి.అగ్రహారం జట్టు విజయం సాధించింది. రన్నర్‌గా అట్లవారిపల్లె జట్టు నిలిచింది. బాల్‌బ్యాడ్మింటన్‌లో అట్లవారిపల్లె టీం గెలుపొందగా, రన్నర్‌గా అట్లవారిపల్లె దళితవాడ టీం నిలిచింది. విజేతలకు నగదు బహుమతి అందజేశారు. చంద్రశేఖర్, కేశవబాబు, జగ్గయ్య, ఎస్.క్రిష్ణారెడ్డి, కోదండరెడ్డి పాల్గొన్నారు.

ఆకాశ వీధిలో మువ్వన్నెల జెండా


శ్రీరంగరాజపురంలో..


కార్వేటినగరం: సైనికులకు సన్మానం


పుత్తూరు: ఎన్‌సీసీ విద్యార్థులతో ప్రిన్సిపల్ చంద్రమౌళి




ఏకాంబరకుప్పంలో జాతీయనాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఎంఈవో, పోలీస్ స్టేషన్ వద్ద జెండావందనం చేస్తున్న సీఐ


విజయపురం: ఎంపీడీవో కార్యాలయంలో..


బీఎంవీ పల్లెలో పేట్లు పంపిణీ చేస్తున్న దాత

నగరి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక జూనియర్ సివిల్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో సూపరింటెండెంట్ ప్రభావతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయవాది మహదేవన్ 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకోవడంతో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఏపీపీ రామశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు ఈజీ బాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో భవానీశంకరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు, ఆర్ఐ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సీఐ మహేశ్వర్ జెండా ఎగురవేశారు. ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు. మోటారు వాహనాల తనిఖీ కార్యాలయం వద్ద ఆర్టీవో వాసుదేవరెడ్డి జెండా ఎగురవేయగా సిబ్బంది, ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ జరీనా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతిభ చూపిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపల్ వేణుగోపాల్ పతాకాన్ని ఎగురవేశారు. పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఏకాంబరకుప్పం ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ నాయకుల వేషధారణలో వచ్చిన విద్యార్థులను ప్రశంసించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు మిన్నంటాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

యువకుల రక్తదానం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా తౌహిద్ జమాత్‌వారు స్థానిక ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరంలో 33 మంది రక్తదానం చేశారు.

విజయపురం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గతణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ కిరణ్ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వడమాలపేటలో ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ జరీనా జెండాను ఆవిష్కరించారు.

యువత త్యాగాలకు సిద్ధంగా ఉండాలి

పుత్తూరు: దేశాభివృద్ధికి యువత అవసరమైతే త్యాగాలకు సిద్ధంగా ఉండాలని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఆదివారం కళాశాలలో జాతీయ జెండాను ఎగుర వేసి ఘనతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీలో ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. స్థానిక సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర జాతీయ జెండాను ఎగుర వేశారు. ప్రభుత్వ పిళ్లారిపట్టు పాలిటెక్నికల్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్వీకుమార్, ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మునివేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, అటవీశాఖ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ క్రిష్ణమోహేష్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం కల్పలతారెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓలు రాజేంద్రప్రసాద్, గిరిజ జాతీయజెండా ఎగురు వశారు. పాలసముద్రం సచివాలయం ఎదుట ఎంపీపీ శ్యామల, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, ఎంపీటీసీ గోవిందరాజ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ జెండా ఎగురవేశారు. శ్రీకావేరిరాజుపురం సచివాలయ ఆవరణలో సర్పంచ్ గాలి మహేష్‌బాబు, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ హేమలత జెండా ఎగురవేశారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: ఎంపీడీఓ, తహసీల్దార్, మండల విద్యావనరులు, పంచాయతీ, విద్యుత్ కార్యాలయాల్లో, పీహెచ్‌సీ, డైట్, పంచాయతీ కారాలయ్యాల్లో, ప్రభుత్వ డిగ్రీ, కళాశాల, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రిటైర్డ్ సైనికులను ఘనంగా సన్మానించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు యూనిఫాం అందజేశారు. సర్పంచ్ ధనంజయవర్మ, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నాగరత్నమ్మ, విద్యుత్ ఏడీఈ చంద్రబాబు, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ2 మనోజ్‌కుమార్, శేషాద్రి పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు: స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే, విప్ డాక్టర్ థామస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లక్ష్మి, జైన్ కర్మాగారంలో మేనేజర్ సమీర్ శర్మ, సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్ , ఎంఈఓ ఆఫీసులో ఆంజనేయులు శెట్టి జాతీయ జెండా ఎగురవేశారు. ఏపీఓ శ్రీనివాసులు, హెచ్‌ఎం హేమలత, ఎంఈఓ-2 గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం(కార్వేటినగరం): మండల కార్యాలయంలో ఎంపీడీఓ మోహన్‌మురళి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లోకనాథపిళ్లై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ సరిత, ఎస్ఐ సుమన్, ఏపీఎం రోజా, ఎంఈఓలు అరుణాచలం రెడ్డి, సబర్మతి, ఏపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. బలిజమొండి వెంగనపల్లె పాఠశాల విద్యార్థులకు కాపుమొండివెంగనపల్లె గ్రామానికి చెందిన కే.భూపతిరెడ్డి ప్లేట్లు, గ్లాసులు వితరణగా ఇచ్చారు. శ్రీధర్ పిల్లలకు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఆళ్లమడుగు, బుచ్చిరెడ్డికండ్రిగ గ్రామాల్లో పిల్లలకు లయన్స్ క్లబ్ తిరుపతి టెంపుల్ ఆధ్వర్యంలో అభ్యసన సామగ్రి అందజేశారు.


నగరి: గణతంత్ర వేడుకల్లో ఆర్డీవో భవానీశంకరి


ఆర్డీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో




కోర్టు ఆవరణలో సహదేవన్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు, మున్సిపల్ కార్యాలయంలో పతాకాన్ని ఎగురవేస్తున్న కమిషనర్




నగరి: డిగ్రీ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్, పుత్తూరు: జెండావందనం చేస్తున్న జడ్జి రాఘవేంద్ర


ముడిపల్లి పాఠశాలలో గణతంత్ర వేడుకలు


పాలసముద్రం: ఎంపీడీఓ కార్యాలయంలో..


పాలసముద్రం సచివాలయంలో..


పాలసముద్రం జూనియర్ కళాశాలలో..


రక్తదానం చేస్తున్న యువకులు


జైన్ కర్మాగారంలో..


కార్వేటినగరం పంచాయతీ కార్యాలయంలో..


జీడీ నెల్లూరు హైస్కూల్లో ఎమ్మెల్యే థామస్


వెదురుకుప్పంలో..


కార్వేటినగరంలో..

ఉత్తమ సేవలకు అవార్డులు

పుత్తూరు: తిరుపతిలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించినందుకు ప్రతిభ అవార్డును పుత్తూరు ఎంవీఐ పి.చంద్రశేఖర్ అందుకున్నారు. ఏపీఎస్‌పీ డీసీఎల్ తిరుపతి కార్పొరేట్ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎండీ సంతోష్‌రావు చేతుల మీదుగా పుత్తూరుకు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ ఎస్.కె.నరసింహన్ ప్రతిభ అవార్డును అందుకున్నారు.

కార్వేటినగరం: నియోజకవర్గంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు చిత్తూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ, ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. కార్వేటినగరం సీఐ(సివిల్) హనుమంతప్ప, డీఎం పురం సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, కార్వేటినగరం తహసీల్దార్ కార్యాలయ అటెండర్ బాలకృష్ణ, శ్రీరంగరాజపురం పీహెచ్‌సీ డాక్టర్ గిరిధర్‌రెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గోవిందయ్య పురస్కారాలు అందుకున్నారు. అలాగే గంగాధరనెల్లూరు మండలం డిప్యూటీ తహసీల్దార్ తులసీరామ్, జీడీ నెల్లూరు సచివాలయంలో విలేజ్ సర్వేయర్ వాసుదేవ్, వెదురుకుప్పం మండలంలో దేవరగుడిపల్లి పంచాయతీ కార్యదర్శి పి.మధు, పచ్చికాపల్లం పీహెచ్‌సీ ఆశావర్కర్ కే.పుష్ప అందుకున్నారు.


కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న చంద్రశేఖర్


ఎండీ నుంచి అవార్డు అందుకుంటున్న నరసింహన్


రాజ్‌కుమార్


సీఐ హనుమంతప్ప


బాలకృష్ణ


డాక్టర్ గిరిధర్‌రెడ్డి


గోవిందయ్య


వాసుదేవ్


మధు


పుష్ప

కోలాహలం.. అగ్నిగుండ మహోత్సవం

వెదురుకుప్పం: మండలంలోని కోణింగిపల్లెలో ఓంశక్తి భక్తులు ఆదివారం అగ్నిగుండ మహోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంశక్తి ఆలయంలో అమ్మవారికి భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి అంబలి పోసి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం పవిత్ర స్నాన మాచరించి ఓంశక్తి పరాశక్తి అంటూ మహిళా భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. దీనికి మండలం నుంచి కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.